# రాయలసీమ ఉరుము-పాటలు (మేలుకొలుపులు)

డా॥చిగిచర్ల కృష్ణారెడ్డి



జానపద వాద్యాలు అనేక రకాలు. చర్మవాద్యాలలో ప్రాంతీయ వాద్యం ఉరుము ఉరుము పాటలు అనే రకాలు వాటిలో మేలుకొలుపుపాటలు ముఖ్యమైనవి. ఉరుము కళాకారులు గ్రామదేవతలకు కొలువుచేస్తారు పూజారికి పూనకం తెప్పించటానికి ఉరుముగతులు పాటలు అవసరమవుతాయి. గంగమ్మ, కాటమయ్య వీరనారాయణస్వామి, పోతలయ్య అనే గ్రామదేవతలకు కొలువు చేస్తారు మేలుకొలువు పాటలు ఇలా పాడుతారు.

మేలుకొనవే వో గంగమాతా మేలూకొనవే
అమ్మా నీవు పుట్టక ముందేనాడూ యుగము లేదూ
జగమూ లేదూ మేలూకొనవే
అమ్మా నీవు పుట్టకముందేనాడూ తూరుపు లేదూ
పడమటా లేదూ మేలూకొనవే
అమ్మా నీవు పుట్టకమందేనాడూ వుత్రమూ లేదూ
దచ్చినమూ లేదూ మేలూకొనవే
అమ్మా నీవు పుట్టకముందేనాడూ భూదేవతాలేదూ
ఆకాశమే లేదూ మేలూకొనవే
అమ్మా నీవు పుట్టకముందేనాడూ నరుడులేదూ
నారాయణుడూ లేదూ మేలూకొనవే
అమ్మా నీవు పుట్టకముందేనాడూ యీసురుడులేదూ



విస్నువూలేదూ మేలూకొనవే
అమ్మా నీవు పుట్టకముందేనాడూ ముప్పది కోట్ల మునులేలేరూ దెబ్బదికోట్ల దేవతలే లేరూ మేలూకొనవే అమ్మా మచ్చ మాయలకారి గంగివే నీవూ మేలూకొనవే
అమ్మాపీనిగీలు తినేవు పిశాచివో మేలూ కొనవే

2. మేలుకొనవమ్మ తల్లి మేలుకొనవమ్మ
భక్తులు వచ్చేరు పూజలు చేసెరు మేలుకొనవమ్మా
నీకు యవ్వరు కానవేరుగా మేలు కొనవమ్మా
నిజారూపూల తల్లివే మేలుకొనవమ్మా
మేలుకొనవమ్మా తల్లి మేలుకొనవమ్మా

ఈ విధంగా ఆ గ్రామదేవతను మేలు కొలుపు పాడుతారు. ఈ పాటలు పాడే సమయంలో ఉరుమును ఒక ప్రక్క మాత్రం 'డప్ డప్' అనే శబ్దం వచ్చేలా కొడతారు. గ్రామదేవతలపై అనేక రకాల గేయా లు పాడుతారు. కథాగానాలు కూడా చేస్తారు. ప్రతి మంగళవారం, ఆది, సోమ వారాల్లో ఈ మేలుకొలుపు పాటలు పాడుతారు. ఈ పాటలలో లయ రాగ తాళ భేదాలతో పాడటం ప్రత్యేకం.

(వచ్చేసంచికలో మంగళం పాటలు)

భావతరంగిణికి ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

చేనేతని ప్రోత్సహించండి



మా వద్ద 80వ నెంబర్ కాటన్ చీరలు, బుటా చీరలు లభించును

**ది పోలవరం మహాత్మాజీ వీవర్సు కో-ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్,**

నెం. హెచ్. 108. పోలవరం
(గూడూరు మండలం, కృష్ణాజిల్లా) పిన్ : 521 162, ఆంధ్రప్రదేశ్

పర్సన్ ఇన్‌చార్జ్ : కె. గుణలత     మేనేజర్ : పి.టి.ఎస్. మల్లిఖార్జునరావు